



# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక :139 | సోమవారం 19 మే 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695





## దేశ అభివృద్ధికి ఒకే దేశం - ఒకే ఎన్నికలు కీలకం : కిషన్ రెడ్డి



న్యూస్ డెస్క్ ,17 మే (కెరటం న్యూస్): ఒకే దేశం - ఒకే ఎన్నికలు దేశవ్యాప్త అవగాహన కార్యక్రమంలో భాగంగా, హెూటల్ కత్రియా లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు , కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ... స్వాతంత్రం సిద్ధించి 76 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఇంకా బ్రిటిష్ వారి విధానాల్ని అవలంబిస్తున్నామని, ప్రధాని మోడీ ఎప్పుడు చెబుతుంటారు ప్రస్తుతం దేశంలో ఉన్నటువంటి వర్తమాన రాజకీయ ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా చట్టాల్ని మార్చుకోవాలని, దానికి అనుగుణంగా కొన్ని మార్చుకున్నాం.

## నిజాం కాలం నాటి నక్షాలకు కూడా మోక్షం కల్పిస్తాం.. మంత్రి పొంగులేటి



న్యూస్ డెస్క్ ,17 మే (కెరటం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో నిజాం కాలం నుంచి ఉన్న నక్షాలకు మోక్షం కల్పించబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో తరతరాలుగా నిజాం కాలం నుండి సర్వే చేయని లేదా సర్వే రికార్డులు లేని 413 గ్రామాలు ఉన్నాయని.. గత పదేళ్లలో ఈ సమస్యకు బీఆర్ఎస్ ప్రభుత్వం పరిష్కారం చూపలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపాలని నిర్ణయించిందన్నారు. ఇందుకు గాను 413 గ్రామాల్లోని ఐదు గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టు నిర్వహించి దానిలో వచ్చే ఫీడ్ బ్యాక్‌ను బట్టి మిగిలిన గ్రామాల్లో కూడా చేపడతామన్నారు.

## దేశ వ్యాప్తంగా 102 రైల్వే స్టేషన్లు ప్రారంభించనున్న మోడీ..



### తెలంగాణలోనూ మూడు..

న్యూస్ డెస్క్ ,17 మే (కెరటం న్యూస్): ఈనెల 22న ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశవ్యాప్తంగా 102 రైల్వే స్టేషన్లను వర్చువల్ గా ప్రారంభించబోతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ రైల్వే స్టేషన్ వద్ద కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో 3 రైల్వే స్టేషన్లు (బేగంపేట, వరంగల్, కరీంనగర్) ఉంటే అందులో మన కరీంనగర్ ఉండటం సంతోషంగా ఉందన్నారు. కరీంనగర్ రైల్వే స్టేషన్ అద్భుతంగా మారిందని.. త్వరలోనే జమ్మికుంట రైల్వే స్టేషన్ ను కూడా ఆధునికీకరించబోతున్నామన్నారు. తీగలగుట్ట ఆర్వోబీ పనులు కూడా కొనసాగుతున్నాయని తెలిపారు. బడ్జెట్ కంటే అదనంగా మరో రూ.2కోట్లు వెచ్చించి రోడ్లు, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నాట్లు తెలిపారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రారంభించబోతున్నామని చెప్పారు.

# మందుబాబులకు బిగ్ షాక్



- మద్యం ప్రియులపై ధరల దాడి
- మద్యం ధరల పెంపును ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం
- క్వార్టర్‌పై రూ.10,హాఫ్ పై రూ.20, ఫుల్‌బాటిల్‌పై రూ.40 పెంపు
- లిక్కర్ ధరల పెంపుతో రూ.2 వేల కోట్ల ఆదాయం ఆశిస్తున్న ప్రభుత్వం

న్యూస్ డెస్క్ ,17 మే (కెరటం న్యూస్): రాష్ట్ర ఖజానాకు ప్రధాన ఆదాయ వనరుగా నిలుస్తున్న మద్యం అమ్మకాలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మద్యం ధరలను పెంచుతూ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ఆదివారం నాడు అధికారిక సర్క్యులర్ జారీ చేసింది.

ఈ మేరకు అన్ని మద్యం రకాలపై ధరలు పెంచారు. క్వార్టర్ బాటిల్‌పై రూ.10, ఆఫ్ బాటిల్‌పై రూ.20, ఫుల్ బాటిల్‌పై రూ.40 చొప్పున పెంచినట్టు అధికారులు ప్రకటించారు. ఇప్పటికే బీరు ధరలు పెంచిన ప్రభుత్వం, మిగతా మద్యం రకాలపై కూడా ధరలు పెంచాలని గతంలోనే నిర్ణయం తీసుకుంది.

ధరల పెంపుకు సంబంధించి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ నివేదిక సిద్ధం చేశారు. మద్యం కంపెనీల అభిప్రాయాలు, ధరల సమీక్ష కమిటీ సూచనల ఆధారంగా రూపొందించిన నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు. కొత్త ధరల ద్వారా ఏడాదికి రూ.2 వేల కోట్ల అదనపు ఆదాయం వస్తుందని అంచనా.

ప్రస్తుతం ఉన్న లిక్కర్ సరఫరా ఒప్పందాలు జూన్ 30తో ముగియనున్న నేపథ్యంలో, జూలై 1 నుంచి అమలులోకి వచ్చే కొత్త ఒప్పందానికి ముందు ఈ ధరల పెంపు జరిగిందని తెలుస్తోంది. డిస్టిలరీలు, డిస్ట్రిబ్యూటర్లు, సప్లై కంపెనీలతో కొత్త ఒప్పందాలకై ప్రభుత్వం సిద్ధమవుతోంది.

అయితే ఛీప్ లిక్కర్ ధరలు ఇప్పటికే ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో అధికంగా ఉండటంతో, మరింత పెంపు వల్ల అక్రమ రవాణా పెరిగే అవకాశముందని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఫేక్ లిక్కర్ వ్యాపారం పెరిగే ప్రమాదం కూడా ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.



# పాత బస్తీలో అగ్నిప్రమాదం

- 17 మంది మృతి
- చార్మినార్ సమీపంలో అగ్నిప్రమాదం
- మంటల్లో చిక్కుకున్న నాలుగు కుటుంబాలు
- స్పాట్లోనే సజీవ దహనమైన ముగ్గురు వ్యక్తులు
- హాస్పిటల్లలో చికిత్స పొందుతూ 14 మంది మృతి
- పెద్ద ఎత్తున పొగ వ్యాపించడమే మరణాలకు కారణం
- ఒకే ఎంట్రీ, ఒకే ఎగ్జిట్ ఉండడంతో పెను విషాదం
- బాధిత కుటుంబాలకు కేంద్రం అండగా ఉంటుందని వెల్లడి
- ఫైర్ యాక్సిడెంట్పై ఆరాతీసిన సీఎం రేవంత్ రెడ్డి
- మెరుగైన చికిత్స అందించాలని ఆదేశాలు జారీ

హైదరాబాద్ ,17 మే (కెరటం న్యూస్): హైదరాబాద్ పాతబస్తీలోని మీర్ చౌక్ దగ్గర జరిగిన అగ్ని ప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య పెరుగుతూనే ఉంది. ఘటనా స్థలంలో ముగ్గురు చనిపోగా.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరో 14 మంది చనిపోయారు. ఈ ప్రమాదంలో మొత్తం మృతుల సంఖ్య 17 కు చేరుకుంది. ప్రమాద సమయంలో భవనలో 30 మంది ఉండగా.. 17 మంది చనిపోయారు. మరి కొందరి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు చెబుతున్నారు.

ఆదివారం తెల్లవారు జామున గుల్జార్ కృష్ణా పెరల్స్ , మోడీ పెరల్స్ మొదటి అంతస్తులో అగ్ని ప్రమాదం జరిగింది. ఏసీ కంప్రెసర్ పేలటంతో భారీ శబ్దాలతో మంటలు వ్యాపించాయి. ప్రమాదం రాత్రి పూట జరగటంతో గుర్తించే సరికి పొగ కమ్మేసింది

### మృతులు వీరే..

- ప్రహ్లాద్ (70)
- మున్ని (70)
- రాజేందర్ మోదీ (65)
- సుమిత్ర (60)
- హమేయ్ (7)
- అభిషేక్ (31)
- శీతల్ (35)
- ప్రియాన్స్ (4)
- ఇరాజ్ (2)
- ఆరూష్ (3)
- రిషబ్ (4)
- ప్రథమ్ (1.5)
- అనుయాన్ ( 3)
- వర్ష (35)
- పంకజ్ (36)
- రజిని (32)
- ఇద్దు (4)

## లష్కరే తొయిబా టాప్ టెర్రరిస్టు ఖలీద్ హతం



న్యూస్ డెస్క్ ,17 మే (కెరటం న్యూస్): లష్కరే తొయిబా టాప్ టెర్రరిస్టు సైఫుల్లా ఖలీద్ మృతిచెందాడు. పాకిస్తాన్‌లో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఖలీద్‌ను కాల్చి చంపారు. ప్రస్తుతం లష్కరే లాంచ్ కమాండర్లతో కలిసి సైఫుల్లా ఖలీద్ పని చేస్తున్నారు. ఉగ్రవాదులు నేపాల్ నుంచి భారత్‌లోకి చొరబడేందుకు ఖలీద్ సాయం చేస్తూ వస్తున్నారు. 2006లో నాగపూర్ ఆర్ఎస్ఎస్ కేంద్ర కార్యాలయంపై దాడి వెనక ఖలీద్ ఉన్న సంగతి తెలిసిందే.

## కాల్పుల విరమణ కొనసాగుతుంది - భారత ఆర్మీ




న్యూస్ డెస్క్ ,17 మే (కెరటం న్యూస్): భారత్-పాకిస్తాన్ కాల్పుల విరమణ ఒప్పందానికి సంబంధించిన వార్తలపై భారత సైన్యం సంచలన ప్రకటన చేసింది. ఆదివారం డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (DGMO) స్థాయి చర్చలు జరగవని భారత సైన్యం స్పష్టం చేసింది. భారత్, పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ ఆదివారం ముగియబోతోందని కొన్ని మీడియాలో వార్తలు వచ్చాయని ఆర్మీ తెలిపింది. దీంతో దేశ వ్యాప్తంగా గందరగోళ పరిస్థితి నెలకొంది. ఈ ఊహాగానాలపై భారత సైన్యం స్పష్టమైన ప్రకటన విడుదల చేసింది.


## ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం..

### ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి



న్యూస్ డెస్క్ ,17 మే (కెరటం న్యూస్): ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతుందని మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి అన్నారు. మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ రెడ్డి, మాజీ ఓఎస్డీ కృష్ణ మోహన్ రెడ్డి అరెస్టులపై ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి స్పందించి మంత్రాలయంలోని ఓ వసతి గృహంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లిక్కర్ స్కాం జరిగిందంటూ విచారణ పేరుతో ఐఏఎస్ అధికారి ధనుంజయ రెడ్డి, అప్పటి ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డిని అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు.

## కారు డోర్ లాక్ పడి నలుగురు పిల్లలు ఊపిరాడక మృతి



# దారితప్పిన రాకెట్

- అర్థంతరంగా ముగిసిన రీశాట్1బీ ప్రయోగం
- ప్రయోగ మూడో దశలో తలెత్తిన సాంకేతిక సమస్య
- సమస్యను గుర్తించిన ఇస్రో చీఫ్ నారాయణన్
- పీఎస్ఎల్వీ ఫెయిల్యూర్పై విశ్లేషణకు కమిటీ ఏర్పాటు
- దేశ సరిహద్దు నిఘా, ఇమేజింగ్ సామర్థ్యాలను పెంచే ప్రణాళిక ఆలస్యం



న్యూస్ డెస్క్ ,17 మే (కెరటం న్యూస్): దేశ సరిహద్దుల్లో నిరంతరం గస్తీ కోసం భారత్ చేపట్టిన ప్రతిష్టాత్మకమైన స్పేస్ ప్రాజెక్టు రీశాట్ 1బి అర్ధంతరంగా ఆగిపోయింది. లాంచ్ చేసిన కొద్ది సేపటికే రాకెట్ దారితప్పడం తో మిషన్ని ఆపేసినట్టు ఇస్రో వర్గాలు వెల్లడించాయి. పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (PSLV-C61) మిషను ఆదివారం తెల్లవారుజామున అరుదైన ఎదురుదెబ్బ ఎదుర్కొంది. మూడవ దశ ప్రొపల్షన్ వ్యవస్థలో ఏర్పడిన సాంకేతిక సమస్య కారణంగా ఉపగ్రహ ప్రయోగం విఫలమైంది.

## బీర్లను, బార్లను నమ్ముకున్న పాలనా ఇది?



మద్యం ధరల పెంపుపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు

బీర్లను, బార్లను నమ్ముకొని పాలన కొనసాగిస్తారా?

మద్యం అమ్మకాల మీదే ఆదాయం పెంచుకుంటారా?

మద్యం హామీలు మరిచిపోయారా?

ఇదేనా మార్పు? ఇదేనా అభివృద్ధి? - హరీష్ రావు

న్యూస్ డెస్క్ ,17 మే (కెరటం న్యూస్): తెలంగాణలో మద్యం ధరల పెంపుపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. బీర్లను, బార్లను నమ్ముకొని పాలన కొనసాగిస్తారా? మద్యం అమ్మకాల మీదే ఆదాయం పెంచుకుంటారా?అంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు.

ఎక్సైజ్ ఆదాయాన్ని పెంచడం ద్వారా తెలంగాణ రైజింగ్ అంటే ఇదేనా అని ప్రశ్నించిన హరీశ్ రావు, కాంగ్రెస్ పాలన సంక్షేమాన్ని విస్మరించి, మద్యం ఆధారిత పరిపాలనకు దారితీస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అట్టడుగు వర్గాలను అవమానించడం వాళ్లకు ఆనవాయితీనే

**మంథనిలో రాజ్యాంగానికి...ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తుండ్లు**
**మంథని ఎమ్మెల్యే వ్యవహారంపై రాహుల్‌గాంధీ జవాబు చెప్పాలె**
**దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలి**
**చర్యలు తీసుకోకపోతే ఏఐసీసీ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తా**
**ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజాస్వామ్య పోరాటం**
**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



మంథని,18 మే (కెరటం న్యూస్): మంథని నియోజకవర్గంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అగ్రవర్ణాల్లోని పేదలను అవమానించడం ఆ కుటుంబానికి ఆనవాయితీగా వస్తోందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తీవ్రంగా ధ్వజమెత్తారు. ఆదివారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంథనిలో రాజ్యాంగాన్ని అవమానపర్చడం అలవాటుగా మారిందన్నారు. అన్ని కులాలకు గౌరవం దక్కాలంటే రిజర్వేషన్ ఉండాలని 78ఏండ్ల క్రితమే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం అందించారని, అయితే 78ఏండ్ల తర్వాత ఆ రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీ అవమానపర్చుతోందన్నారు. దేశంలో అత్యున్నత స్థానమైన పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశి కృష్ణను ఎమ్మెల్యే దంపతులు అవమానపర్చారని ఆయన అన్నారు. మంథని ఎమ్మెల్యే, ఆయన సతీమణి దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్‌లు ఎంపీని అగౌరపర్చేలా వ్యవహరించారన్నారు. దేవాదాయ శాఖ నుంచి సరస్వతీ పుష్కరాల సందర్భంగా పలు పత్రికలు ఇచ్చిన అడ్వటైజ్‌మెంట్‌లో ఎంపీ పేరు, ఫోటో లేకపోవడం ఆయనను అవమానించడమేనన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్దమని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినట్లేనని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎంపీ ఏ పార్టీ అయినా తనకు సంబందం లేదని, తనకు రాజ్యాంగమే ముఖ్యమన్నారు. నియోజకవర్గంలో రాజ్యాంగం, ఓటు విలువ తెలియక ఒక్క కుటుంబ కబంధ హస్తాల్లోమగ్గిపోతున్నారని, అలాంటి పరిస్థితిల్లో బీసీ, ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు నిజమైన వెలుగులు రావన్నారు. ఏ పార్టీ అయినా వార్డు మెంబర్ నుంచి పార్లమెంట్ సభ్యుడి వరకు ఖచ్చితంగా ప్రతి ప్రభుత్వ కార్యక్రమాల్లో వారి పేర్లు ఉండాలని, వారు ఖచ్చితంగా గౌరవించబడాలని ఆయన అన్నారు. ఎవరో తనకు ఇష్టం లేదంటే ఉపేక్షించడానికి రాజ్యాంగం ఒప్పుకోదన్నారు. అయితే సంవిదాన్ బచావ్ అంటూ రాహుల్ గాంధీ రాజ్యాంగం బుక్కు పట్టుకుని దేశమంతా తిరుగుతున్నాడని, అయితే మంథనిలో ప్రజల ఓట్లతో గెలిచిన వ్యక్తి రాజ్యాంగాన్ని అవమాన పర్చుతున్నాడని, దీనికి రాహుల్ గాంధీ, ప్రభుత్వం జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సరస్వతీ పుష్కరాల సందర్భంగా ఏర్పాటు చేసిన కటౌట్లలో అమ్మవారి ఫోటోలను కాళ్ల కింద పెట్టుకున్న వాళ్లు ఎంపీ పేరు, ఫోటో ఎందుకు పెట్టలేదన్నారు. ఎంపీని అగౌరవపర్చుతూ రాజ్యాంగాన్ని అవమానపర్చిన వారిపై రాష్ట్రపతి, లోక్‌సభ స్పీకర్, సెక్రటరీ, అసెంబ్లీ సెక్రటరీలకు ఫిర్యాదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఒక్క పార్లమెంట్ సభ్యుడికి అవమానం జరిగితే పార్లమెంట్ మొత్తం అవమానించబడినట్లేననే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. దేవాదాయ శాఖ నుంచి పత్రికలకు యాడ్ ఇచ్చి ఎంపీని అవమానించిన దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్‌పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి విధుల నుంచి తొలగించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో రాహుల్ గాంధీ, ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే డిల్లీలోని ఏఐసీసీ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఒక రాజకీయ కుటుంబం నుంచి వచ్చాడని, అలాంటి యువకుడిని గౌరవించాలే కానీ అగౌరవపర్చవద్దన్నారు. మంథనిలో ప్రజాస్వామ్యాన్ని అవమానపర్చుతున్న నేపద్యంలో ప్రజాస్వామ్య పోరాటానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్ గౌడ్, బీ ఆర్ ఎస్ నాయకులు తగరం శంకర్ లాల్, ఆరేపల్లి కుమార్, కొండ రవీందర్, పుప్పాల తిరుపతి జంజర్ల శేఖర్, పెగడ శ్రీనివాస్, కనవేన శ్రీనివాస్, రోడ్డ శ్రీనివాస్, ఎరుకల రవి, మాచిడి రాజు గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.




## వివాహ వేడుక సందర్భంగా మేరు సంఘం సేవా కార్యక్రమం



కరీంనగర్,18 మే (కెరటం న్యూస్): జిల్లా మేరు సంఘం అధ్యక్షులు పెండ్యాల మహేష్ కుమార్ ఆధ్వర్యంలో రాయుళ్ల వెంకటేష్ పెద్ద కుమార్తె రాయుళ్ల దీపిక వివాహం సందర్భంగా 50 కేజీల బియ్యాన్ని రాయుళ్ల వెంకటేష్ కు పెండ్యాల మహేష్ కుమార్ అందించడం జరిగింది ఈ కార్యక్రమానికి రాష్ట్ర మేరు సంగం నాయకులు మాడిశెట్టి కిషన్ జిల్లా కార్మిక అధ్యక్షులు గూడూరు రాజు నగర కార్యదర్శి ఓదెల లక్ష్మీనారాయణ ఓదెల రమేష్ సూర్య టెలర్స్ పాల్గొన్నారు.

## హైదరాబాద్ పాతబస్తీలోని గుల్జార్ హౌస్ లో అగ్ని ప్రమాదం

**మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా "చిన్నారెడ్డి**



హైదరాబాద్,18 మే (కెరటం న్యూస్): పాతబస్తీలోని గుల్జార్ హౌస్ లో ఆదివారం జరిగిన అగ్నిప్రమాదంలో 17 మంది మృతి చెందడం పట్ల రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి దిగ్ర్భాంతి వ్యక్తం చేశారు. 17 మంది మృతుల కుటుంబాలకు చిన్నారెడ్డి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని చిన్నారెడ్డి కోరుకున్నారు.

## కోనరావుపేట మండల యూత్ కాంగ్రెస్ ఆద్వర్యంలో నరేంద్ర మోది దిష్టి బొమ్మ దహనం



కోనరావుపేట మే 18 (కెరటం న్యూస్):లోక్ సభ ప్రతిపక్ష నేత ఎంపీ రాహుల్ గాంధీ కి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేని మోడీ సర్కార్ బీహార్ రాష్ట్రం దర్భంగాలో అంబేద్కర్ హాస్టల్లో దళిత విద్యార్థులను రాహుల్ గాంధీ ని కలవనీయకుండా కేంద్ర పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని రాహుల్ గాంధీ పై అక్రమ కేసులు పెట్టి ఎఫ్ఐఆర్ లు నమోదు చేస్తున్నందున బిజెపి ప్రభుత్వ నియంత పరిపాలనకు నిరసనగా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ సూచన మేరకు, వేములవాడ నియోజకవర్గం అధ్యక్షులు న్యాత నవీన్ ఆదేశాల మేరకు ఆదివారం రోజు కోనరావుపేట మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి ప్రభాకర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు నరేంద్ర మోడీ దిష్టి దహనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీకి ప్రజల్లో వస్తున్న ఆధరణ చూసి ఓర్వలేని మోడీ సర్కార్ రాహుల్ గాంధీ పర్యటనలను అడ్డుకోవడం సిగ్గు చేటు అన్నారు.బిజెపి ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన రాహుల్ గాంధీ కి దేశ ప్రజల్లో ఉన్న ఆదరణను పోగొట్టలేవని స్పష్టం చేశారు...త్వరలోనే బిజెపి పార్టీకి దేశ ప్రజలు సరైన బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు.రాహుల్ గాంధీ మీద నమోదు చేసిన ఎఫ్ఐఆర్ వెనక్కి తీసుకోకపోతే రాబోయే రోజుల్లో ఒక్క బీజేపీ నాయకుడిని కూడా బయట తిరగనియ్యం అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యూఐ మండల అధ్యక్షులు వెంకటేష్, యూత్ నాయకులు అబ్బసాని దినేష్, వడ్డేపల్లె మధు,ములిగే నవీన్, గడిపెల్లి వినయ్, మాసం జనార్దన్, వేణు రెడ్డి, గొల్లపల్లి నవీన్, శేషు, పాకాల వినయ్, రాజు, గొట్టే ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ ను భ్రష్టు పట్టించింది బిఆర్ఎస్ కాదా..?

**-నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే**
**-10 సంవత్సరాల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని వైఫల్యం బిఆర్ఎస్ ది**
**-పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్**

కరీంనగర్ ,18 మే (కెరటం న్యూస్): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చూసి ఓర్చుకోలేని మాజీ మంత్రి, కరీంనగర్ శాసన సభ్యుడు గంగుల కమలాకర్ కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉంది. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బి.ఆర్.ఎస్ కరీంనగర్ ను కాకవికాలం చేసి నాలుగు జిల్లాలుగా విడదీసిన ఘనత టీఆర్ఎస్ పార్టీది కాదా? కేవలం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు కేటాయించిన ఘనత కాంగ్రెస్ పార్టీది కాదా అలాగే కొత్త రేషన్ కార్డులను ప్రతి గ్రామంలో ఇస్తుంది అది కమలాకర్ గారికి కనబడుట లేదా కావాలంటే ఆయన స్వయంగా వెళ్లి గ్రామ గ్రామం తిరుగుతూ ఒకసారి ఇందిరమ్మ ఇల్లు అదే విధంగా రేషన్ కార్డులకు సంబంధించినటువంటి సమాచారాన్ని తెలుసుకుంటే మంచిది స్మార్ట్ సిటీ పేరు మీద 100 కోట్ల రూపాయలు వస్తే అప్పుడు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ నాయకులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై నగర అభివృద్ధి విషయంలో వెనుకడుగుకు టిఆర్ఎస్ కారణం కాదా?? మీరు వేసిన తీగల వంతెన పైపై మెరుపులే తప్ప పూర్తిస్థాయిలో నాణ్యమైనదిగా ఎందుకు చేయలేకపోయారో మాజీ మంత్రి గంగుల కమలాకర్ గారు చెప్పాలి చివరకు అభివృద్ధి పేరుతో కరీంనగర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పేరును కేసీఆర్ గెస్ట్ హౌస్ గా మార్చి అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి మెప్పు కోసం ప్రాకులాడి గెస్ట్ హౌస్ పేర్లు కూడా మార్చిన ఘనత మీది. కేవలం కుటుంబ పాలనలో నడిచిన బి ఆర్ ఎస్ పాలనలో కల్వకుంట్ల కుటుంబం మాత్రమే రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేసింది నిజం కాదా? జిల్లా ఇంచార్జ్ మంత్రి ఎవరని గంగుల అడగడం హాస్యస్పదం. ఉమ్మడి కరీంనగర్ జిల్లా గురించి మాట్లాడే మాజీ మంత్రి ప్రముఖ పుణ్యక్షేత్రాలు అయిన కొండగట్టు వేములవాడ యొక్క అభివృద్ధి కోసం అప్పుడు ఎందుకు మాట్లాడలేదు... రాష్ట్రంలో అధికారం కోల్పోతే తప్ప గంగుల కమలాకర్ కి అభివృద్ధి గుర్తుకు రాదా ..? కరీంనగర్ జిల్లా ప్రజలకు ఏం చేశారో పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో జిల్లా కేంద్రాన్ని ఏం అభివృద్ధి చేశారో గంగుల కమలాకర్ శ్వేతపత్రం విడుదల చేయాలి. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల లోపే జిల్లా కేంద్రం అభివృద్ధితో పాటు నియోజకవర్గాల వారీగా నిధులు కేటాయిస్తూ ఉంటే అది చూసి ఓర్చుకోలేని టిఆర్ఎస్ నాయకులు గగోలు పెడుతు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఆ పార్టీని ఆ పార్టీ నాయకులను ప్రజలు పట్టించుకునే రోజులు పోయాయని బి ఆర్ఎస్ ఎస్ నాయకులు గుర్తించాలి.



# సినిమా న్యూస్

## నవీన్ చంద్ర 'కరాలి' మొదలైంది




నవీన్ చంద్ర , రాశీ సింగ్ , కాజల్ చౌదరి హీరో హీరోయిన్లుగా మందలపు శివకృష్ణ నిర్మిస్తున్న తొలి చిత్రం 'కరాలి' . ఈ మూవీకి రాకేష్ పొట్ట దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీమతి మందలపు ప్రవల్లిక సమర్పణలో విక్రాంత్ ఫిల్మ్ క్రియేషన్స్ బ్యానర్ పై ఆదివారం పూజా కార్యక్రమాలతో మొదలైంది. చిత్ర యూనిట్‌కు సాహు గారపాటి స్క్రిప్ట్‌ను అందజేసి ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ కొట్టగా, శ్రీహర్షిణి ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ అధినేత గోరంట్ల రవికుమార్, యాస్పైర్ స్పేసెస్ మేనేజింగ్ డైరెక్టర్ తుమాటి నరసింహా రెడ్డి కెమెరా స్విచ్ ఆన్ చేశారు.

నవీన్ చంద్ర మాట్లాడుతూ... 'కొత్త వారు కొత్త పాయింట్‌తో వచ్చినప్పుడు సినిమాలు నిర్మించేందుకు శివ గారి లాంటి ధైర్యం ఉన్న వాళ్లు ముందుకు రావాలి. 'కరాలి' అనే టైటిల్ ఎంత కొత్తగా, డిఫరెంట్‌గా ఉందో సినిమా కూడా అంతే కొత్తగా ఉంటుంది. ఇంత వరకు నేను చేయని ఓ డిఫరెంట్ యాక్షన్ డ్రామా ఇది" అని అన్నారు.

నిర్మాత మందలపు శివకృష్ణ మాట్లాడుతూ 'నేను కేంద్ర ప్రభుత్వ మాజీ ఉద్యోగిని. అక్కడ వీఆర్ఎస్ తీసుకుని సినిమాల మీద ప్యాషన్‌తో ఇంత వరకు కూడబెట్టుకున్న డబ్బులతో ఇక్కడకు వచ్చాను. నాకున్న ప్యాషన్‌తోనే ప్రొడక్షన్ స్టార్ట్ చేశాను. ఆ టైంలోనే రాకేష్ పొట్ట గారు కథను చెప్పారు. నాకు ఆ కథ చాలా నచ్చింది. క్వాలిటీలో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మిస్తాం. కొత్త యాక్షన్ మూవీని అందరి ముందుకు తీసుకు వస్తాం" అని అన్నారు.

## వరల్డ్‌వైడ్‌గా విజయ్ సేతుపతి ఏస్..

పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు ఉన్న యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ సేతుపతి. మక్కళ్ సెల్వన్ లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం ఏస్ . ఈ చిత్రానికి 'ఒరు నల్ల నాల్ పాత్తు సొల్రెన్' ఫేం ఆరుముగకుమార్ దర్శకత్వం వహించాడు. రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటించగా.. యోగి బాబు కీలక పాత్రలో నటిస్తున్నాడు.

ఏస్ మే 23, 2025న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే విడుదల చేసిన ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. కాగా ఈ చిత్రాన్ని తెలుగులో ఎస్‌పీ సినిమాస్ విడుదల చేస్తున్నట్టు మేకర్స్ తెలియజేశారు. రొమాంటిక్ క్రైం కామెడీ నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీతో రుక్మిణి వసంత్ కోలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది.దివ్య పిళ్లై, బబ్లూ పృథ్వీరాజ్, బీఎస్. అవినాష్, ముత్తు కుమార్, రాజ్ కుమార్, డెనెస్ కుమార్, ఆల్విన్ మార్టిన్, ప్రిస్సిల్లా నాయర్, జాస్పర్ సుపయ్య, కార్తీక్ జై, నాగులన్, జహ్రినారిస్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీని 7Cs ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ నిర్మిస్తుంది.





## కాలింగ్ బెల్ ఎందుకు కొడతారో తెలుసా!



ఆది నారాయణ ఓ రిటైర్డ్ ప్రభుత్వాధికారి. ఆయన ఎవరితో మాట్లాడకుండా తన పనేంటో తాను చూసుకుంటూ జీవితాన్ని గడుపుతుంటాడు. కనిపించిన వాళ్లని కసురుకుంటూ ఎప్పుడూ కోపంగా ఉంటాడు. ఎప్పుడూ ద్వేషంతో ఉండే ఆయన జీవితంలోకి ఓ రోజు చిన్ను అనే 12ఏళ్ల పిల్లాడు వస్తాడు. మరి ఈ పిల్లాడు ఆయన జీవితంలోకి ఎందుకు వచ్చాడు? అసలు వీరిద్దరి మధ్య ఎలాంటి అనుబంధం ఏర్పడింది? అనేది తెలియాలంటే 'కాలింగ్ బెల్' చిత్రం చూడాల్సిందే. నటుడు సాయి శ్రీనివాస్ వడ్లమాని, అరుణ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రమిది. శ్రీకాంత్ దేవరకొండ తెరకెక్కించిన ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ నిర్మించింది. ఓ పెద్దాయన బాలుడి కథ చుట్టూ తిరిగే కథతో రూపొందిందీ సినిమా. "అసలు 'కాలింగ్ బెల్' ఎందుకు కొడతారో తెలుసా?" అంటూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈ చిత్రం ప్రముఖ ఓటీటీ ఈటీవీ విన్ వేదికగా నేటి నుంచి ప్రసారం కానుంది.

## కన్నప్ప నుండి కొత్త పోస్టర్ రిలీజ్




టాలీవుడ్ స్టార్ మంచు విష్ణు ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న చిత్రం 'కన్నప్ప' ప్రపంచవ్యాప్తంగా జూన్ 27న థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం ప్రమోషన్ కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహిస్తోంది. ఇదివరకే విడుదలైన పోస్టర్లు, టీజర్‌లు, పాటలు సినిమాపై భారీ అంచనాలను నెలకొల్పాయి.

తాజాగా, మేకర్స్ ఈ చిత్రం నుంచి కౌంట్‌డౌన్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో శివుడి పాత్ర పోషిస్తున్న బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్ అద్భుతమైన లుక్‌తో ఆకట్టుకుంటున్నారు. "జూన్ 27న 'కన్నప్ప' మీ ముందుకు వస్తోంది. ఇంకా కేవలం 40 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి" అంటూ మంచు విష్ణు ఈ పోస్టర్‌ను తన 'ఎక్స్' ఖాతాలో అభిమానులతో పంచుకున్నారు.

బాలీవుడ్ దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించిన ఈ భారీ బడ్జెట్ చిత్రంలో రెబల్ స్టార్ ప్రభాస్ ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారు. అంతేకాకుండా, మోహన్ బాబు, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, శరత్ కుమార్, కాజల్ అగర్వాల్ వంటి ప్రముఖ తారాగణం ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'కన్నప్ప' కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## పాయల్ రాజ్‌పుత్ వింత సమస్యతో బాధపడుతుందా?



ఇండస్ట్రీలో హీరోయిన్స్ గా సక్సెస్ అవ్వడం అంత ఆషా మాషీ కాదు. అయితే కొందరు మాత్రం ఓవర్‌నైట్ స్టార్స్‌గా మారుతున్నారు. ఒకే ఒక్క సినిమాతో స్టార్ స్టేటస్ పొందుతున్నారు. అలాంటి వారిలో పాయల్ రాజ్‌పుత్ ఒకరు. ఈ అమ్మడు ఆర్ఎక్స్ 100 చిత్రంతో మంచి హిట్ అందుకుంది. ఇందులో నెగెటివ్ పాత్ర పోషించి అందరి మన్ననలు పొందింది. పాయల్ నటించిన తొలి చిత్రం హిట్ అందుకున్నప్పటికీ ఆ తర్వాత అదృష్టం మాత్రం కలిసిరావడం లేదు. అయితే హిట్స్ ఫ్లాప్స్ అనే సంబంధం లేకుండా వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తుంది. ఈ మధ్య మంగళవారం అనే సినిమాతో మరో మంచి హిట్ తన ఖాతాలో వేసుకుంది.

పాయల సోషల్ మీడియాలోను చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తనకు సంబంధించిన పర్సనల్, ప్రొఫెషనల్ విషయాలు షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా కంటి సమస్యతో బాధపడుతున్నట్టుగా చెప్పుకొచ్చింది. తన కంటికి ఏమీ కూడా సరిగ్గా కనిపించడం లేదట. అలా హెల్త్ బాగా లేకపోయినా కూడా ఇచ్చిన కమిట్మెంట్ కోసం ఓపెనింగ్ ఈవెంట్ కోసం వెళ్లిందట. తన కంటికి మాత్రం అన్నీ రెండు రెండుగా కనిపిస్తున్నాయట. అక్కడ ఎలా మేనేజ్ చేస్తానో. ఈ కళ్ల అద్దాలతో అయితే కవర్ చేశాను అంటూ పాయల్ చెప్పుకచ్చింది. ఈ అమ్మడికి ఏ సమస్య వచ్చిందో తెలియక అభిమానులు కూడా కంగారు పడుతున్నారు.

ఇక పాయల్ ప్రస్తుతం సరైన అవకాశం, సక్సెస్ కోసం చూస్తోంది. ఆర్ఎక్స్ 100 తరువాత అవకాశాలు బాగానే వచ్చిన కూడా అవన్నీ సక్సెస్ కాలేకపోయాయి. . చివరకు మంగళవారం అంటూ మళ్లీ అజయ్ భూపతి వల్లే హిట్టు దొరికింది. అలా చాలా ఏళ్లకు మళ్లీ మంగళవారం అంటూ హిట్టు కొట్టినా పాయల్ కి అవకాశాలు కరువయ్యాయి. ఈ ముద్దుగుమ్మ తెలుగులో మొత్తం 12 సినిమాల్లో నటిస్తే కేవలం రెండు మాత్రమే హిట్టయ్యాయి. యంగ్ హీరో కార్తికేయ సరసన ఆర్ఎక్స్ 100 మూవీ ,మంగళవారం సినిమా చిత్రాలు మంచి విజయాలు సాధించాయి. ఈ భామ తెలుగుతోపాటు కన్నడ, పంజాబీలో పలు చిత్రాల్లో నటించింది. కానీ అక్కడ సైతం నిరాశే ఎదురైంది. ఇక చేసేదేమి లేక అందాల ఆరబోతతో కుర్రకారును కవ్విస్తూ ఉంటుంది పాయల్ రాజ్ పుత్.